తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
ఆదివారం
05 ఏప్రిల్ 2026
పేజీలు : 12



# ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ ఏప్రిల్ 4 (జనం సాక్షి)
జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.



# ఊదేస్తున్నారు...

- సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత వాడవాడలా స్మోకింగ్ జోన్లు..
- పేరుకే కోస్టా చట్టం అమలు మాత్రం శూన్యం...
- విద్యా సంస్థలకు దగ్గరలో సిగరెట్ల అమ్మకాలు...
- పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఆస్పత్రుల పాలవుతున్న యువత
- ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు..
- అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి....

సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్య కాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. మెదక్ జిల్లా వివిధ మండల పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్‌ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోస్టా చట్టం ప్రకారం స్కూల్‌కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవలపైకలెక్టర్ ప్రశంసలు,
- ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 4,(జనంసాక్షి): గ్రామ ప్రజల సురక్షిత భద్రతకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయనినాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.
శనివారం కల్వకుర్తి మండలంలోని తాండ్రా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి, తన సొంత నిధులు 12 లక్షల,50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 67 సీసీ కెమెరాలను,

మిగతా5లో



# అగో జగ్గన్న అంటూ చిన్నారుల కేరింతలు..

- స్కూల్ బస్సు ఎక్కి ఆప్యాయంగా వాళ్ళతో ముచ్చట్లు పెట్టిన జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 4 (జనం సాక్షి) నేను మీకు ఎలా తెలుసు అంటూ జగ్గారెడ్డి అడగ్గా.. "రీల్స్ లో మిముల్ని చూస్తాం" అంటూ సమాధానం ఇచ్చిన స్కూల్ పిల్లలు రీల్స్ లో ఏం చూస్తారని జగ్గారెడ్డి అడగ్గా.. "మీరు అందరికీ హెల్ప్ చేసే వీడియోలు, రామ్ మందిర్‌లో భజన చేసే వీడియోలు, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల వీడియోలు చూస్తా"మని పిల్లలు ఉత్సాహంగా చెప్పారు. పటాన్ చెరులోని పెట్రోల్ బంకు వద్ద జరిగిన శని వారం సన్నివేశం ఈ పిల్లలు వెలిమెల, పాటి, పోచారం, ఇస్నాపూర్, పటాన్ చెరు ప్రాంతాలకు చెందిన వారు. జగ్గారెడ్డి తమ వద్దకు వచ్చి, బస్సు ఎక్కి మాట్లాడటంతో చిన్నారుల సంతోషం వ్యక్తం చేశారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



కొండాపూర్ ఏప్రిల్ 4 జనం సాక్షిమండల పరిధిలోని గంగారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించేందుకు గ్రామ సర్పంచ్ సరిత అశోక్, పలు వార్డుల వార్డు మెంబర్స్ గ్రామస్తుల పట్ల ప్రత్యేక తర్వాత తీసుకుంటున్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై, గ్రామ సర్పంచ్ సరిత అశోక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు మిగతా7లో

# అవని దిన పత్రిక సంపాదకుడు కూతురు రాజిరెడ్డికి మాతృ వియోగం

పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



నంగునూరు,ఏప్రిల్ 4 (జనం సాక్షి)
అవని దిన పత్రిక సంపాదకుడు, సీనియర్ జర్నలిస్టు కూతురు రాజిరెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సుశీలా రెడ్డి తల్లి కూతురు మల్లవ్వ(85) శుక్రవారం రాత్రి మరణించారు. అశ్రు నయనాల మధ్య ఆమె అంత్యక్రియలు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగాయి. శనివారం ఉదయం మాజీ మంత్రి హరీష్ రావు నర్మెటలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మల్లవ్వ భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు తుల ఉమ, రాష్ట్ర మహిళ నాయకులు, మాజీ కార్పోరేషన్ చైర్ పర్సన్లు మంత్రి శ్రీదేవి, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యులు సుమిత్రానంద్ తనోబా, బీఆర్ఎస్ మహిళా నాయకులు రుద్రారాధ, పద్మ, నిర్మల, మంతూరు పద్మ, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు రామ్మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, ఆకుబత్తిని రాము, టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి, జర్నలిస్టులు రమణారావు, సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మాజీ జడ్పీటీసీలు తడిసిన ఉమాదేవి, మల్లయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు లింగం గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, నాయకులు కిష్టారెడ్డి, ఎల్ల అరవింద్ రెడ్డి, నాయిని వెంకట రెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, శనివారం బాబు, అజీజ్, నార్లపురం శ్రీనివాస్, నారాయణ, రాళ్ళబండి రమణాచారి రాజిరెడ్డిని పరామర్శించారు. మల్లవ్వ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.



## లక్ష్మీనరసింహస్వామినీ దర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, ఏప్రిల్ 04 (జనం సాక్షి) :
మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు,మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఎమ్మెల్యేకు తీర్థ పసాదాలు అందజేశారు. తదుపరి శాలువాతో సత్కరించి,స్వామివారి చిత్ర పటం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు చాకరిమెట్లకు ఎమ్మెల్యే

**- మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్**



శివ్వంపేట ఏప్రిల్ 4 జనంసాక్షి : ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయానికి ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల పార్టీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆమె జన్మదిన వేడుక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామకమిటీ అధ్యక్షులు, మహిళా కమిటీ అధ్యక్షులు, యువత విభాగం నాయకులు, బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సిగరెట్ ఊదేస్తున్నారు...

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 04(జనం సాక్షి):
మెదక్ జిల్లా వివిధ మండలాల్లో పాఠశాలలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్‌ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళ తున్నారు.

**- విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం..**

18 ఏళ్ల దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్‌గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్‌గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

**- పెరుగుతున్న క్యాన్సర్ కేసులు..**

వేగంగా రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, 'త్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు పెరుగుతు న్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకో కుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికే మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యా న్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదీ ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

**- అధికారులు ఏం చేస్తున్నారు... :** పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్టా చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో పొగాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారు లు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..




## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



సదాశివపేట ఏప్రిల్ 4 (జనం సాక్షి)
ఆర్థిక సోమత లేక వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. సదాశివపేట పట్టణ,మండలం నుంచి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులు మొత్తం 44 మందికి రూ. 11,60,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసిలు అందజేయడంలో సంగారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలో ముందంజ ఉండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు,పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్,మున్సిపల్ కౌన్సిలర్ లు కొత్తగొల్ల సోమశేఖర్,నాసిర్, సర్పంచులు తొంట కృష్ణ,అనిల్ రెడ్డి, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ



తూప్రాన్, ఏప్రిల్ 4.( జనం సాక్షి):
తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో శనివారం ఉదయం 7 గంటలకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని తూప్రాన్ డిఎస్పి నరేందర్ రెడ్డి శాంతి జెండాను ఊపి ప్రారంభించారు. ఏసుక్రీస్తు ప్రభువు పునరుద్ధానుడైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి క్రైస్తవ సంఘాలు శ్రీకారం చుట్టాయి. ఈ నేపథ్యంలో తూప్రాన్ మరియు మనోహరాబాద్ మండలాలలో క్రైస్తవ సంఘాలు ఏకతాటి పై రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సిఎస్ఐ చర్చ్ నుండి శాంతి ర్యాలీనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి నరేందర్ గౌడ్ ను క్రైస్తవ సంఘల పాస్టర్లు శాలువాతో సన్మానించారు. అనంతరం తూప్రాన్ ప్రధాన రహదారి గుండా 30 మంది పాస్టర్ల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీగా వెళుతూ ఏసుక్రీస్తు పునరుద్దానుడైన విధానాన్ని తెలియజేస్తూ పోతరాజుపల్లి కమాన్ సిఎస్ఐ చర్చ్ వద్ద విశ్రమించారు. ఈ సభ అనంతరం తూప్రాన్ ఎస్సై గంగరాజు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ క్రైస్తవ సంఘాల ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ తిమోతి, సి ఎస్ ఐ చర్చ్ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ వసంత కుమార్, సెక్రెటరీ జీవరత్నం, ట్రెజరర్ శాలెం రాజు, ప్రసంగికులు రేవ్. సాల్మోన్ రాజ్, ఫాదర్ వినీత్, క్యాథలిక్ ఫాదర్ ధనరాజ్, పాస్టర్స్. కే మోజెస్, జి ప్రసాద్, ఎస్ మోజేష్, స్వామి దాస్, సామేల్ రాజ్, దేవరాజ్, దేవదానం, బాబు, కిరణ్, పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్

జిల్లా విద్యాశాఖ ఏడి శంకర్‌కి పత్రం



సదాశివపేట ఏప్రిల్ 4 (జనం సాక్షి) ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవా లని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ పేర్కొన్నారు. శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి శంకర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో నడుస్తున్న సెంట్ ఆన్స్ ప్రైవేట్ పాఠశాల, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిం చబడుతోందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆరోపించింది. ఈ పాఠశాలకు "సెంట్ ఆన్స్" పేరుతో మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, యాజమాన్యం "శ్రీ చైతన్య స్కూల్" పేరుతో తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థుల అడ్మిషన్లు చేపడుతున్నారన్నారు. ఇష్టానుసారంగా అధిక ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిద ండ్రు లను భయభ్రాంతులకు గురి చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమాచారం అందించి నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో కపోవడం పట్ల డివైఎఫ్ఐ అసంతృప్తి వ్యక్తం చేస్తుం దని వెల్లడించారు. కావున వెంటనే ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తప్పుడు ప్రచారం నిర్వహి స్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సెంట్ ఆన్స్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్ష ణం స్పందించి విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యా యం చేయాలని కోరారు. నాయకులు శివ, సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులపంట కల్పవల్లిగా.. కాళికామాత ఆలయం

వెల్దుర్తి ఏప్రిల్ 4 జనం సాక్షి : వెల్దుర్తి మండలంలోని మన్నేవారి జలాల్పూర్ గ్రామ సమీపంలో వెలసిన కాళికామాత అమ్మవారి ఆలయం విరాజిల్లుతుంది. గతమూడేళ్ల క్రితం కొద్దిమంది భక్తుల సంకల్పంతో కాళికామాత అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. కాళికా మత అమ్మవారి ఆలయాలు అతి తక్కువ ఉండడంతో జలాల్పూర్‌లో ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఆలయానికి ఓ ప్రత్యేకత సంచరిం చుకుంది. నిత్యం భక్తుల ఆలయ ధర్మకర్త సహకారంతో దూపదీప నైవేద్యం



కార్యక్రమాలు కొనసాగుతుండగా భక్తుల తాకిడి పెరిగింది. శనివారంఆలయ మూడవ వార్షికోత్సవ ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. శనివారం ఉదయం మంగళ గోశా మహాగణపతి పూజ షష్టి పుణ్యావ చనం గోపూజ అఖండ ప్రజ్వల నము అగ్నిప్రతిష్ట విశేష పూజలుహోమములు అమ్మవారికి భక్తులు సమర్పిం చుకకోన్న కోరికల మాలదరణ నిర్వహించారు. ఆదివారం 108 కుండములతో అమ్మవారికి విశేష పూజలు యాగాలు అమ్మవారికి పంచామృత అభిషేకాలు 51శక్తి పీటల దేవతములు జయాధులు పూర్ణాహుతి మహా నైవేద్యం తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందని ఆలయ ధర్మకర్త సత్యనారాయణ ఉపాధ్యక్షులు సుదర్శన్‌లు తెలిపారు ఆధ్యాత్మిక ఈ కార్యక్రమాలు పురోహితుడు నాగేశ్వర శర్మ వైదిక నిర్వహణలోజరుగుతాయన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రచార ధర్మకర్త బోధన్ సాయిలు తన ఆధ్యాత్మిక ఆరోగ్య పరిరక్షణ ప్రసంగాన్ని భక్తులకు వినిపించారు. హోమంలో 70 మంది జంటలు పాల్గొనగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మించారు. యజ్ఞంలో పాల్గొన్న భక్తులు ఆలయ అభివృద్ధికి తన వంతు విరాళాలను పెద్ద ఎత్తున అందజేశారు.






# క్రైస్తవుల్లో ఉత్సాహం నింపిన రన్ ఫర్ జీసస్

**- పాల్గొన్న టిజిఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సంగారెడ్డి టౌన్ ఎప్రిల్ 04 (జనం సాక్షి) ఏసుక్రీస్తు పునరుద్దానుడై తిరిగి మూడో రోజు లేచిన ఈస్టర్ పండగ సందర్భంగా సంగారెడ్డి యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని సంగారెడ్డి పాత బస్టాండ్ నుండి ఈఎస్ఐ చర్చి వరకు జీసస్ కార్యక్రమం కొనసాగింది. రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాటు అనంత కిషన్, లు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రైస్తవులు అంటేనే శాంతి సమాధానంతో ఉంటారని అన్నారు. యేసు క్రీస్తు పునరుద్ధానుడై తిరిగి మూడవరోజు లేచిన దేవుడు యేసు ప్రభువు అని, క్రైస్తవులు 40 రోజులు ఉపవాస ప్రార్థనలు ముగించుకొని ఈస్టర్ పండగని ఘనంగా నిర్వహిస్తారని అన్నారు ప్రజలకు శాంతి సందేశాన్ని అందించుకుంటూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించారని అన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్నందుకు సంతోష ంగా ఉందని సంతోష వ్యక్తం చేశారు. క్రైస్తవ సోదరీ సదరీమణులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన సంతోష్, యు సి ఎఫ్ నాయకులు రూబేన్ రెడ్డి, మధు, సునీల్, ప్రవీణ్, సి ఎస్ ఐ చర్చ్ పాస్టర్లు వివిధ సంఘాల పాస్టర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు...

**- ఏప్రిల్ 23 నుంచి 26 వరకు శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు**

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 04( జనం సాక్షి): మెదక్ పట్టణం శ్రీ వెంకటే శ్వర స్వామి దేవాలయం లో 36 వ బ్రహ్మోత్సవ సమహ్వానం విచ్చేసిన మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కంచి మధుసూదన్, కౌన్సిలర్స్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంకటే శ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 26 వరకు నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, పబ్బ రాజమణి, మాయ గంగామణి, కాంగ్రెస్ నాయకులు కానుగు భూపతి రాజ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై నవిద్

కృష్ణ, ఏప్రిల్ 3 (జనం సాక్షి): ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది యువత తక్కువ సమయంలో, సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్ప డుతున్నారని కృష్ణ మండలం ఎస్సై నవిద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ మాయలో పడకుండా జాగ్రత్తపడాలని , తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఎస్సై నవిద్ సూచించారు. తల్లిద ండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, వారి రోజువారీ కార్యకలాపాలను గమనించాలని సూచించారు. మ్యాచ్‌ల సమయంలో పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు గమనిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

# అభివృద్ధి పథకంలో నడిపేందుకు మెదక్ మున్సిపాలి పాలకవర్గం




మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 04 (జనం సాక్షి): మెదక్ మున్సిపాలిటీ అన్ని వార్డులలో అభివృద్ధి పథంలో నడిపేందుకు మెదక్ మున్సిపాలిటీ పాలకవర్గం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో అభివృద్ధి పథకంలో నడిపేందుకు పాలకవర్గం కట్టుకుంది. ఏది ఏమైనప్పటికీ బి ఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తామని మున్సి పాలిటీ పాలకవర్గం ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకున్నట్టు స్థానిక సమాచారం. అన్ని వార్డు మున్సిపా లిటీలో ముఖ్యంగా, నీటి సమస్య, మోరీల ద్వారా దుర్వాసన రాకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకొని మెదక్ మున్సిపాలిటీ వార్డు సమస్యల కోసం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తామని మున్సిపల్ చైర్మన్ రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మెదక్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు.

## ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై విస్తృత అవగాహన

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 4 జనంసాక్షి



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వనపర్తి విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చిన్న నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. అగ్నిప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, ఫైర్ ఎక్విప్‌మెంట్ వినియోగం ఎలా ఉండాలనే అంశాలను ప్రయోగా త్మకంగా ఆసుపత్రి సిబ్బందితో చేయించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని, అందుకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది వై. శ్రీనివాసులు, వి. కురుమయ్య, టి. బాలకొండ, ఎ. అశోక్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6న నాగర్ కర్నూల్‌లో డైరీ సైన్స్, లైఫ్ సైన్స్ విద్యార్థులకు జాబ్ మేళా



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డైరీ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. జాబ్ మేళా కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సిరవిన్ బయోలాజికల్ లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్‌షిప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ సోమవారం నాడు ఈ జాబ్ డ్రైవ్ నిర్వహించబడుతుందని అన్నారు. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు. ఈ జాబ్ మేళాలో జూనియర్ ఆఫీసర్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్), ఎగ్జిక్యూటివ్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. డైరీ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్ డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా ఫైనల్ ఇయర్ చదువు తున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో ఈనెల 6న సోమవారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని సూచించారు. 18 నుంచి 25 సంవత్స రాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848289763 నంబర్‌ను సంప్రదిం చవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, ఉమాదేవి, దశరథం, ముజఫర్, నరేష్, రాఘవేందర్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిభిరం విజయవంతం

కృష్ణ, ఏప్రిల్ 4 (జనం సాక్షి): మండలం కున్సీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిభిరం విజయవంతం అయింది. డాక్టర్ సోమనాథ్ రెడ్డి దంత వైద్యులు ఆధ్వర్యంలో వారి వైద్య బృ ందం చేత ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ సర్పంచ్ మ్యాకల్ సురేష్, ఉప సర్పంచ్ యు.రాము, బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన కన్న తల్లి దండ్రులను సొంత ఉరిని మర్చిపోరాదనే మాట ఏదైతే ఉందో అదే స్పూర్తితో డాక్టర్ సోమనాథ్ రెడ్డి సొంత గ్రామనికి సేవా చేయాలి, గ్రామ విద్యార్థులకు ప్రజలకు మంచి ఆరోగ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిబిరం నిర్వహించరాని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని వారిని ఆదర్శశీగా తీసుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. గ్రామ పుర ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు డి రాంచందర్ మాస్టర్, సుభాష్ గౌడ సోంశేఖర్ గౌడ్, శరణు గౌడ్, వెంకటరెడ్డి గౌడ నాగిరెడ్డి గౌడ, పి చిన్న శరణుగౌడ, జనార్దన్ యువకులు, పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**



నంగునూరు, ఏప్రిల్4(జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాల ంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో ఉం చుకుని, ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకు ండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు సరైన ధరలు, సకాలంలో కొనుగోలు, మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రైతు బతుకుదెరువు మాత్రమే కాదు, అతని ఆర్థిక స్థితి మెరుగుపడేలా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోంది. పంటల కొనుగోలు సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు గోదాములు, తూకం యంత్రాలు, రవాణా సౌకర్యాలు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, కొను గోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేయడం, మద్దతు ధరలు రైతులకు లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రైతు ఉత్పత్తికి సరైన విలువ దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని అన్నారు.రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండా చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్‌రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా రన్ ఫర్ జీసస్

**- జెండాఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బృంగిరత్నమాల**




కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 4,(జనంసాక్షి): గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగలను పురస్కరించుకొని కల్వకుర్తి క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ కల్వకుర్తి పట్టణంలో అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాల తో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణా మయుడన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన,పాల్గొన్న ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలిపారు. కాగా ఎంబి చర్చి నుంచి ప్రారంభమైన ఈ రన్ ఫర్ జీసస్ మహబూబ్ నగర్ చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా కూరగాయల మార్కెట్ బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది,కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,వివిధ సంఘాల పాస్టర్స్, నిర్వహణ కమిటీ సభ్యులునేరటి రవి, నందు ,యోహాను,శ్రీకాంత్, చింటు, జాయ్,అనేక చర్చల నుంచి క్రైస్తవులు వందలాది మంది పాల్గొన్నారు.

## టిప్పర్ పట్టివేత

కృష్ణ ఏప్రిల్ 4 (జనం సాక్షి): అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. శు క్రవారం రాత్రి డ్యూటీ లో ఉన్న పోలీస్ సిబ్బంది శనివారం తెల్లవారుజామున సుమా రు 04:00 గంటల సమయంలో గుడేబ ల్లూర్ శివారులోని టై-రోడ్ సమీపంలో అనుమానాస్పదంగా ఒక టిప్పర్ నంబర్ కేఏ36సి 4095 కనిపించగా ఆపి తనిఖీ చేశారు. ఆ టిప్పర్ లో నల్లమట్టి లోడ్ చేసి ఉన్నట్లు గమనించారు. అనుమతులు లేకుండా నల్ల మట్టిని అక్రమంగా తరలిస్తూ, అధిక లాభాల కోసం విక్రయి స్తున్నట్లు తేలిందని తెలిపారు. రెండో టిప్పర్ టై రోడ్ శివారులో శనివారం నాడు తెల్లవారుజామున అను మానాస్ప దంగా మరో ఒక టిప్పర్ వాహనం కెఎ36సి 4100 కనిపించగా వాహనాన్ని తనిఖీ చేశారు. దీనితో ఆ టిప్పర్ వాహనాన్ని నల్ల మట్టితో సహా పోలీస్ స్టేషన్ కు తరలించి, ఈ విషయమై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు నవీద్ తెలిపారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి


**– అంబేద్కర్ యువజన సంఘం**



మక్తల్, ఏప్రిల్ 04 (జనంసాక్షి) డా బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక ఐ.బీ లో మహాత్మా పూలే అంబేద్కర్ జయంతిల సందర్భంగా ఈ నెల 13న మక్తల్ పట్టణంలోని కేశవనగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర సాయంత్రం 5 గంటలకు నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు మనుధర్మం ప్రకారం అగ్రవర్ణాల ఆధిపత్య, అణిచివేత కింద నలిగిపోతూ సామాజిక, రాజకీయ వివక్షతకు గురవుతున్న శూద్ర, అతి శూద్ర వర్గాలకు అగ్రవర్ణాలతో పాటు చదువుకునే అవకాశం దక్కాలని కొట్లాడి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మా జ్యోతిబాపూలే డా.అంబేద్కర్ ల జయంతుల సందర్భంగా మక్తల్ లో బహిరంగ సభను, భీం ర్యాలీని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభలో ప్రధాన వక్తగా పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, బహుజన మేధావి కుమార స్వామితో పాటు తెలంగాణ ఉద్యమ కారులు, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి సూర్యచంద్ర వంటి ముఖ్యవక్తలతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు మహాత్మ పూలే అంబేద్కర్ ల జీవిత ఆచరణను, ప్రస్తుత కాలానికి వారి ఆశయ సాధన ప్రాధాన్యతపై ప్రసంగిస్తరన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పూలే అంబేద్కర్, బహుజన వాదులు,ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృధ్విరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, దళిత నాయకులు జీర్గల్ నాగేష్ మాదిగ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. హెచ్.జి పోలప్ప, పెరియార్ సంఘం నాయకులు అక్షయ్, పుడమి ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు కర్రెం శ్రీనివాస్, తల్వార్ నరేష్, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 4,జనంసాక్షి: కల్వకుర్తిమున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్ తండావడ్త్యావత్ దేవేందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా నిర్వహించిన గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొని,గృహ యజమాని వడ్త్యావత్ దేవేందర్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఆనందం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో దేవేందర్ నాయక్,స్థానిక నాయకులు,చందునాయక్, హర్యా నాయక్, కుమార్ నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్,దాస్యనాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ముకురాల తిరుపతి రెడ్డిని నియమించాలి



కల్వకుర్తిరూరల్,ఏప్రిల్04,జనంసాక్షి: కల్వకుర్తి మండలంలో ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కమిటీలు అందరికీ తెలిసిన విషయమే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బెక్కెర బాల్ రెడ్డినీ ప్రకటించినందుకు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముకురాల తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన వెంట ఉన్న కిసాన్ సెల్ మండల వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ కోసం నిరం తరం కష్టపడి పని చేస్తున్నటువంటి ముకురాల తిరుపతిరెడ్డి నీ కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు రైతులు కిసాన్ సెల్ గ్రామ కమిటీల నాయకులు కోరారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం ఒక సైనికులు లాగా పని చేస్తున్నటువంటి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి నీ అధిష్టానం గుర్తించి కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమిస్తే మును ముందు కూడా పార్టీ కోసం తన సేవలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అభిమానులు తెలిపారు. ఆయన గత ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ 6గ్యారంటీల సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామంలో తిరుగుతూ కిసాన్ సెల్ గ్రామ కమిటీలు వేస్తూ రైతులను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామంలో ఉండే కార్యకర్తలకు ధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ పైన కార్యకర్తలకు అవగాహన తెలియపరుస్తూ పార్టీ కోసం పని చేశారని ఆయా గ్రామాలకు చెందిన కిసాన్ సెల్ కమిటీల రైతులు ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రామ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలకం



గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల నీఘాలో గ్రామాలు సురక్షితంగా ఉంటా యన్నారు. నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని తెలిపారు. గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని అన్నారు. తాండ్ర గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి అందిస్తున్న సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సీసీ కెమెరాల నిఘాలో గ్రామాలు మరింత సురక్షితంగా మారుతాయని చెప్పారు. నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని,ఒక సీసీ కెమెరా వంద మంది భద్రతా సిబ్బందితో సమానమని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అలాగే రూ.70 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించి,గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గ్రామంలో 5 కోట్లు రూపాయలతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంకట గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి,ఇ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు,కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం,సాయి రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా పట్టణ ప్రణాళిక పనులు



మక్తల్, ఏప్రిల్ 04 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రోజు వార్డు పరిధిలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ముల్లకంపలు, చెత్తాచెదారం, తొలగించినట్లు వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా అల్కూరి పావని మాట్లాడుతూ వార్డ్ పరిధిలోని అన్ని రహదారుల వెంబడి జెసిబి, సిబ్బందితో చెత్తాచెదారం తొలగించి, రోడ్డు ఇరువైపుల ఉన్న ముళ్ళకంపాలను తొలగించి వార్డ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పారిశు ధ్యం మీద అవగాహన పెంచుకొని చెత్తను బయట పారేయకుండా చెత్త వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది చెన్నకేశవులు, మారెప్ప, వార్డ్ ఆఫీసర్ విష్ణుప్ప, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, ప్రవీణ్ కుమార్, కాలుద్దీన్ ఉమర్, ఆనంపల్లి రమేష్, కే.ప్రవీణ్ కుమార్, వల్లంపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

– కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 4,జనంసాక్షి: కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్లో ప్రవేశపెట్టిన అటువంటి"సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్" విధానాన్ని ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

పోలీస్ డిపార్ట్మెంట్లో ఈ కొత్త విధానాన్ని ఎవరైనా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్కు రాకు ండా వాళ్లకు నచ్చిన ప్రదేశంలో,లేదా వారిఇంటి వద్ద నుంచి ఫిర్యాదు ఇవ్వడానికి పోలీసువారిని కోరితే,పోలీసు అధికారులు బాధితుల వద్దకు వెళ్లి ఆ ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి, ఫిర్యాదు దారులకు ఉచితంగా ఎఫ్ఐఆర్ కాపీను ఇవ్వడం జరుగుతుంది. బాధితులపై లైంగిక దాడులు కానీ, హత్యలు,దాడి చేయడం,చిన్న పిల్లలపై, మహిళలపై జరిగే నేరాలు,అట్రాసిటీ కేసులు గురించి, వికలాంగులు, మహిళలు,చిన్నపిల్లలు ఎవరైనా నేరం గురించి పోలీస్ స్టేషన్‌కి రాలేని వారు 100కు డయల్ చేసినచో పోలీసు అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదు స్వీకరించి కేసులు నమోదు చేయ డం జరుగుతుంది. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో 5 కేసులు బాధితుల ఇంటికి వెళ్లి పిర్యాదు స్వీకరి ంచి కేసులు నమోదు చేయడం జరిగింది. కాబట్టి ఈ కొత్త విధానాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని కల్వకుర్తి డిఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాకు తెలియజేశారు.





## ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 4,జనంసాక్షి: కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంఎల్లికల్ గ్రామానికి చెందిన మాడెం పర్వతాలు అకస్మాత్తుగా మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్‌లో చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను కలసి పరావ ఠ్శించిన సర్పంచ్ జల్లెల పద్మ కృష్ణయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకా రంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లోకేష్ ,పర్వతాలు, మునియా, ఎముకంటి వెంకటయ్య, పర మేష్, శేఖర్, వెంకటయ్య, వావిళ్ళ శీను ఆడెపు అశోక్ , ఉడుతల భీమయ్య, బైరాపురం తిరుపతయ్య ,కృష్ణయ్య నావనూలు, కోట్ల బాలకృష్ణ, వసంత సైదులు, వసంత మహేష్,గుండయ్య యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



మల్దకల్ ఏప్రిల్ 4(జనంసాక్షి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవస్థానం వారు అన్నదానం ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి,దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ కార్యక్రమంలో మధుసూదనా చారి,చంద్రశేఖరరావు, గోవర్ధన్,శ్రీనివాసులు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఐఆర్‌తో మరింత చేరువలోకి న్యాయం : ఎస్సై రజిత




రేవల్లి, ఏప్రిల్ 04 (జనంసాక్షి)
ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ ఐఆర్' విధానాన్ని అమలు చేస్తున్నామని రేవల్లి మండల ఎస్సై రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రజిత మాట్లా డుతూ మండల పోలీసులు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానాన్ని అమలు చేస్తోందని అన్నారు. బాధితులు హత్య, అత్యాచారం, దోపిడీ చోరీ, కిడ్నాప్, మహిళలు, చిన్నారులపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటు చేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని తెలిపారు.

## భవానయ్య మృతి ఆధ్యాత్మిక,కళారంగాలకు తీరని లోటు



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 04 : కొమురవెల్లి దేవస్థాన వంశ పారంపర్య గురువు, గొప్ప హార్మోనియం కళాకారుడు, రంగస్థలనటుడు చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన నడిపూడి మఠం భవానయ్య శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా చేర్యాల రచయితల సంఘం నాయకులు మాట్లాడుతూ భవానయ్య మృతి ఆధ్యాత్మిక కళారంగాలకు తీరని లోటని అన్నారు. చేర్యాలలో హరికథలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగినప్పుడు హార్మోనియం వాయిద్య కళతో అందరినీ అలరిం చేవాడని గుర్తు చేశారు. భవానయ్య మృతికి సంఘం నాయకులు గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ,ఎలికట్టె ఆయిలయ్య లు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజశ్రీ,ఉప్పల ప్రభాకర్, అంబటి అంజయ్య, భూమిగారి మనోహర్ పాల్గొన్నారు.

## కోనాయపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : సర్పంచి మన్నే కళ్యాణ్




తూప్రాన్ ఏప్రిల్ 4 (జనం సాక్షి): మనోహరాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంను అన్నిరంగాలలో అభివృద్ధిలో ఉంచుతామని సర్పంచ్ మన్నె కళ్యా ణ్ ముదిరాజ్ అన్నారు. మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. గ్రామంలో నూతనంగా వెలసిన నివాసాలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామస్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో రేషన్ పంపిణీ : జనం అవస్థలు

మెదక్ ఏప్రిల్ 04 (జనం సాక్షి) ః మండలంలోని బి.బి.పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం రేషన్ దుకాణంగా మారిపోయింది. గత కొన్ని ఏళ్లుగా రేషన్ షాపును పంచాయతీ భవనంలోనే కొనసాగిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ దుకాణం గ్రామ కురులు వద్ద న లేకపోవడంతో ఉసురుమంటూ ప్రజలు గ్రామపంచాయతీ ఆఫీస్‌కు వెళ్లి రేషన్ తెచ్చుకుంటున్నారు. ఆటం కంగా మారిన పంపిణీపంచాయతీ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే గ్రామస్తులు, సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులు రేషన్ రద్దీ వల్ల ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా శాలిపేట, బి.బి. పూర్ తండా వాసులు సరుకుల కోసం వచ్చి గంటల తరబడి ఎండలో వేచి చూడాల్సి వస్తోంది. కార్యాలయ గదుల్లో రేషన్ బస్తాలు నింపేయడంతో పాలనా పరమైన పనులకు ఆటంకం ఏర్పడుతోందని సిబ్బంది, ప్రజలు వాపోతున్నారు.? అధికారులు“ఎక్కడ ద తరబడి ఇదే తంతు నడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రేషన్ షాపును పంచాయతీ కార్యాలయం నుండి వేరే భవనానికి మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన రాజేష్ ముదిరాజ్

వెల్దండ ఏప్రిల్ 04 (జనంసాక్షి) : మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు రాజేష్ ముదిరాజ్ శనివారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని తలకొండ పల్లి మండలం వెంకటాపూ ర్ గ్రామ సర్పంచ్ బుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనం గా సన్మా నించారు. ఈ కార్యక్రమం లో డిల్లీ నిరంజన్,డిల్లీ వెంకటయ్య శ్రీశైలం వెంకటేశ్ వెంకటయ్య రాగుల రమేష్,తదితరులు ఉన్నారు.



## గురులోక్ మాసంధ్ ప్రభు (బావోజీ)ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 4(జనం సాక్షి)

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు (బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ అధికారి/ఆర్డీవో రామచందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ కు గౌరవ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం గురు లోక్ మాసంద్ ప్రభు ను, పక్కనే ఉన్న కాళీకా దేవి మాత ను కలెక్టర్ దర్శించుకు న్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్‌ను ఆర్డీవోను సన్మానించారు. కాగా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు జా తర ఉత్సవాలు ముగుస్తాయనీ, అధికారులంతా జాతర ముగిసే వరకు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే భక్తులం దరూ తిరిగి వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలను సజావుగా కొనసాగించాలని, జాతర ముగిసే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపివో



సుధాకర్ రెడ్డి, డీపీఆర్ వో రషీద్, తహశీల్దార్ జయరాములు, మద్దూరు, కొత్తపల్లి ఎంపీడీవోలు, సీఐ సైదులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రషీద్**



నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 4(జనం సాక్షి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ తెలిపారు. శనివారం నారా య ణపేట 1బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠ శాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఉదయకాల ప్రార్థనలు పాల్గొని వంటగదిని పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పారిశుద్ధ్యం మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. అలాగే పదవ తరగతి విద్యా ర్థులతో మాట్లాడి పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశమై మాట్లాడారు.



## సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

చిలప్ చేడ్,04 ఏప్రిల్ జనంసాక్షి : మండల పరిధిలోని గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్ గ్రామాలలో అక్రమంగా నిలువ చేసిన ఇసుకప్పులను మండల రెవెన్యూ అధికారులు గత నెలలో సీజ్ చేసి అధికారికంగా వేలం ప్రకటించగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది అభ్యర్థులు వేలం పాటలో పాల్గొనేందుకు మండల రెవెన్యూ శాఖ కి 5000 రూపాయలు డీడీ రూపకంగా కట్టి శనివారం నాడు మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో జరిగిన వేలం పాటలో పాల్గొన్నారు. 8 కుప్పలు 81 ట్రాక్టర్లు వేలం వేయగా 2 లక్షల 97వేలకు 4గురు అభ్యర్థులు దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్ ఎంపిడివో ప్రశాంత్ ఆర్ ఐ సునీల్ జిపివో లు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా రావాలి



అమరచింత జనం సాక్షి

అమరచింత నియోజకవర్గంపునర్విభజనకు పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా రావాలని మాజీ రాష్ట్ర అడ్వకేట్ జనరల్, హైకోర్టు సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. అమరచింత పట్టణంలో డిఎంఆర్ పాఠశాలలో నిర్వహించిన అమరచింత నియోజకవర్గ సాధన కొరకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయబడినది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర చింత నియోజకవర్గం సాధన కోసం ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఆత్మకూరు నాయకులు మేధావులు విద్యావంతులు రెవెన్యూ డివిజన్ కు మా మద్దతు ఉంటుందని తెలిపారు. అమరచింత నియోజకవర్గం ఏర్పాటుకు ఆత్మకూర్ ప్రజలు మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు నూతన సర్పంచులు కౌన్సిలర్లు సినీ నిర్మాత మహంకాళి శ్రీనివాసులు రిటైర్డ్ అటవీశాఖ అధికారి రామన్ గౌడ్ రిటైర్డ్ ఎంఈఓ ఎస్పీ రత్నం కౌన్సిలర్లు ఎం రాజు తిరుమలేష్ రాములు లక్ష్మి వెంకటేష్ పావని ఉషన్న వేద విష్ణు అంజి అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ హనుమంతు నాయక్ వెంకటేశ్వర రెడ్డి జయసింహారెడ్డి తెలుగు తిరుమలేష్ బిజెపి పట్టణ అధ్యక్షులు లావణ్య అంజి ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

చౌటకూర్ ఏప్రిల్ 04 జనంసాక్షి :

చౌటకూర్ మండల కేంద్రంలోని తాహ సిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రెవెన్యూ అధికారి లో ఇటీవల నోటీసులు అందజేశారు. ఇటీవల రైతులు ఆందోళన చేయడంపై ఈ సందర్భంగా ఆర్ ఆర్ఆర్ పరిధిలో భూ సేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపుల కోసం జరుగుతున్న నవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. సంగారెడ్డి ప్రాజెక్ట్ ఆర్ఆర్ఆర్ పాల్గొన్న అధికారులు అధికారులు చేపడుతున్న పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిహారం చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నామాల కిష్టయ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆటపాటలతో కూడిన విద్య చాలా బాగుంది

మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ



చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 04 : ఆటపాటలతో కూడిన విద్యను పిల్లలకు అంగన్వాడీ టీచర్లు నేర్పించడం చాలా బాగుందని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ బాల నర్సయ్య అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రం కుర్మ వాడలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఐసీడీఎస్, రిలయన్స్,క్రై అర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు కలిసి పిల్లలతో బాల మేళా నిర్వహించారు. దీనిలో భాగంగా ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ నుంచి కథ ఆటలు, పాటలు, సృజనాత్మకత పూర్వ గణిత భావన లు పిల్లలు నేర్చుకున్నవన్ని చూపించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్,చేర్యాల ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి,కాన్సిలర్లు ఒగ్గు వెంకటమ్మ, కమలాపురం గీతాంజలి, కొమ్ము రాజేశ్వరి, వెలగల దుర్గయ్య, పోతిగంటి ప్రసాద్, షరీఫా బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తుల తిరుపతి రెడ్డి, ఆర్ ఎఫ్ ఫౌండేషన్ క్రై, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ సరఫరా

## - ఈ నెల 30 వరకు పంపిణీ - జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్

మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 (జనం సాక్షి): మెదక్ జిల్లా ప్రజలకు సమాచారం మేరకు జిల్లాలో మొత్తం 520 రేషన్ దుకాణాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన (03) నెలల సన్న బియ్యం నిల్వలు రేషన్ సమృద్ధిగా ఉంచబడి, నిరంతరంగా సరఫరా చేయబడుతున్నాయి. జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న (03) నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఈ నెల 30-04-2025 వరకు కొనసాగుతుంది. ప్రతి లబ్ధిదారుడు ఎలాంటి తొందరపాటు లేకుండా సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు పొందవలసిందిగా కోరడమైనది. సరుకుల కొరత లేదా పంపిణీ నిలిచిపోవడం వంటి ఎలాంటి సమస్యలు



లేవని స్పష్టంగా తెలియజేయబడుతోందని అన్నారు. జిల్లా పరిపాలన తరఫున సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాము. సంబంధిత అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా పనిచేస్తూ, పారదర్శకంగా మరియు సకాలంలో సన్న బియ్యం సరఫరా జరిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా గందరగోళానికి లోనుకాకుండా ప్రశాంతంగా తమకు లభ్యమయ్యే (03) రేషన్ సరుకులను ఈ నెల 30 వ తేది వరకు పొందాలని విజ్ఞప్తి చేయడమైనది. ఏవైనా సమస్యలు ఎదురైన పక్షంలో సమీప తహసీల్దార్ కార్యాలయం లేదా సంబంధిత సివిల్ సప్లై అధికారులను సంప్రదించవచ్చు అని వెల్లడించారు.

# మహనీయుల జయంతి పోస్టర్ విడుదల

చౌటకూర్, ఏప్రిల్ 4 (జనం సాక్షి): చౌట్కూర్ పుల్కల్ మండలం లో వివిధ గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ మెంబర్ బహుజన నాయకులతో కలిసి శనివారం సింగూర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న చాయ్ చేస్కో వద్ద మహనీయుల సభ విజయవంతం చేయాలని పోస్టర్లు



ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య నిర్వాహకులు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో వచ్చే మహనీయుల జయంతులు బాబు జగ్జీవన్‌రామ్ ఏప్రిల్ 5, జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11, అంబేద్కర్ ఏప్రిల్ 14 జయంతి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించి, విజయవంతం చేయాలని ఏప్రిల్ 13న జోగిపేట శ్రీరామ పక్షన్ హల్‌లో జరిగే మన మహనీయులు బాబు జగ్జీవన్ రాం మహాత్మా పూలే బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీ యుల జయంతి కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ కార్యక్రమనికి వక్తలు నలిగంటి శరత్ చామర్ అరుణ గోగులమండ వస్తున్నారని వారి జయంతి ఉత్సవాలను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

చేపట్టడంతోగ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గ్రామంలోకి రాగానే ప్రజలు డప్పుల చప్పుళ్లతో, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ పెద్దలు, నాయకులు శాలువాలతో సత్కరించి అభివృద్ధిపై తమ ఆశలను వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మిస్తున్నా ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ పరిశీలించారు. నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన నిర్మల జగ్గారెడ్డి, పూర్తయిన ఇళ్లకు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా వేసిన తాగునీటి బోరును చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు. తదనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడం మా బాధ్యత" అని తెలిపారు. గ్రామ భద్రతకు సీసీ కెమెరాలుగ్రామ



భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కోసం పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి,ఎంపీడీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఏఈపీఆర్ శ్రీనివాస్ రెడ్డి, అల్లాపూర్ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సునీల్,మాజీ ఎంపీపీ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## మద్యపాన నిషేధంపై పోలీసుల అవగాహన

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 04 : మద్యపాన నిషేధంపై పోలీసులు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని గుర్జకుంట గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధం పై ఇటీవల గ్రామ పంచాయతీ తీర్మానం చేసినట్లు ఆ గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు తెలిపారు. ఈ మేరకు చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్, ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ సువర్ణ శని వారం గ్రామాన్ని సందర్శించారు. చట్టానికి విరుద్ధంగా ఎవ్వరు గ్రామాలల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేసిన,కిరాణం దుకాణాలలో మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంపూర్ణ మద్యపానం నిషేధంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే పల్లా

చేర్యాల ఏప్రిల్ 04 (జనంసాక్షి) :



గజ్వేల్‌లోని మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్యాంపు కార్యాలయం అంటే అది ప్రభుత్వ ఆస్తి అని దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాల యం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పోలీసులు దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమన్నారు.

## వార్డు అభివృద్ధి నా లక్ష్యం : సిర్సనగండ్ల శేఖర్

వెల్దండ ఏప్రిల్ 4 (జనంసాక్షి): వెల్దండ మండల కేంద్రంలో 12 వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజలకు విద్యుత్ అవసరాలు మెరుగుపరిచేందుకు 12వ వార్డు సభ్యులు సిరిసనగండ్ల శేఖర్ ఆధ్వర్యంలో శనివారం 10



స్తంభాలకు త్రీ ఫేస్ వైరు కనెక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ఏడు విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో ఏ సమస్య ఎదురైనా వెంటనే పరిష్కరించి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజాసేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఉర్కొండ ఏప్రిల్ 04, ( జనం సాక్షి ) ;
నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామ ఉప సర్పంచ్ పోలే రాజశేఖర్ అనూష దంపతుల కుమారుడు రియాన్ష్ రుద్ర మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శేఖర్ యాదవ్ తో పాటు మాజీ ఎంపీపీ రాధా జంగయ్య, మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా,మండల మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ నిరుద్యోగులకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు

**- జిల్లా మైనార్టీ శాఖ అధికారిని నుషిత**

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 4 (జనం సాక్షి)
తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగ యువతకు విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్ వంటి ఉద్యోగాలతో పాటు ఒమన్‌లో డైరెక్టర్ ఆఫ్ స్టడీస్ అండ్ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్ అండ్ టెక్నికల్ ఆఫీసర్, క్లోత్ క్లీనర్, అగ్రికల్చర్ ఇంజనీర్, కొబ్బరి కోత కార్మికులు, కాంక్రీట్ 3D ప్రింటర్ ఆపరేటర్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జర్మనీలో రిజిస్టర్డ్ జనరల్ నర్స్, ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్ ఉద్యోగాలు, ఖతర్ లో రిజిస్టర్డ్ నర్స్,పురుషులు, మహిళలు, హౌస్ కీపింగ్, వెయిటర్లు, కుక్స్, హోటల్ రిసెప్షనిస్ట్ మహిళలు మాత్రమే, అలాగే గ్రీస్‌లో స్పా థెరపిస్ట్ మహిళలు మాత్రమే, ఎలక్ట్రీషియన్, మెయింటెనెన్స్, ప్లంబర్, లైఫ్ గార్డ్స్, గార్డెనర్స్, క్లీనర్స్, డెలివరీ బాయ్స్, ఫిషర్‌మెన్ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ - 8, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాలని ఆమె కోరారు.

# గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషం

**ఇందిరమ్మ రాజ్యమా,రేవంత్ రెడ్డి గూండా రాజ్యమా**

**దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని-రవిందర్ గౌడ్**

తూప్రాన్ ఏప్రిల్ 4(జనం సాక్షి):
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్య అని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ బొంది రజని -రవిందర్ గౌడ్ తీవ్రంగా



ఖండించారు. శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ల ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం బాధాకరమన్నారు. డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్ష రెడ్డి కి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# అంబలి కేంద్రంతో పేద ప్రజల దాహార్తి

**రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి**

పెబ్బేరు ఏప్రిల్ 4 జనం సాక్షి
వేసవి కాలం దృష్ట్యా పెరుగుతున్న ఎండల తీవ్రతను గమనించి, ప్రజల దాహార్తిని తీర్చేందుకు పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని వాసవి మాత షాపింగ్ కాంప్లెక్సు వద్ద శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం తరఫున ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మున్సిపల్ ఛైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. స్వర్గీయ భీమిశెట్టి బాలచంద్రయ్య జ్ఞాపకార్థం, కుమారులు విజయభాస్కర్, రవి బాబు, కోడళ్లు కవిత, సుభాషిణిల ఆర్థిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పెబ్బేరు ఆర్యవైశ్య పట్టణ, మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న సమయంలో బాటసారుల కోసం ఇలాంటి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. ముఖ్యంగా శనివారం సంతకు వచ్చే వందలాది మంది ప్రజలకు ఈ అంబలి ఎంతో ఊరటనిస్తుంది. అమ్మవారి పేరు మీద ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం ఆర్యవైశ్యుల సేవా నిరతికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ సుమిత్ర, కౌన్సిలర్లు జమ్ములమ్మ, కృష్ణ, ఏఎంసీ వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డిలతో పాటు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు డి.



మహేష్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విశ్వనాథం శెట్టి, సభ్యులు శంకర్, బాలరాజు, విజయ్ కుమార్, శ్రీనివాసులు, బుచ్చయ్య, ప్రకాష్, హరికృష్ణ, రాధిక, భాగ్యలక్ష్మి, స్వరాజ్యం, సుమలత, నాగ ప్రసాదు, భీమిశెట్టి,శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, వినోద్, సందీప్, కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, షకీల్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రభుత్వం

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత
చిన్న శంకరం పేట ఏప్రిల్ 4 (జనం సాక్షి)
ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రజలకు అండగా ఉందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 88 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు. అలాగే నార్సింగ్ మండలం కళ్యాణ లక్ష్మి చెక్కులు 20, చిన్నశంకరంపేట మండలంకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు 50 మందికి, నార్సింగి మండలంకు చెందిన 20 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు నిర్మించుకునే విధంగా కృషి చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన వారికి ఎవరికైనా ఇల్లు రాలేక పోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడుతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసేందుకు గాను ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.
పేదలకు సొంతింటి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు హలవత్ మోహన్ నాయక్, అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఐఆర్ నమోదు ఇంకా సులభతరం : ఎస్సై

వీపనగండ్ల, ఏప్రిల్ 5 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ప్రజలకు ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేశారు అనే అంశం పైన స్థానిక మండల ఎస్సై జె నరేష్ కుమార్ అవగాహన కార్యక్రమం ని ఈ సందర్భంగా మాట్లాడుతూ హత్య, అత్యాచారం, దోపిడి లాంటి నేరాల పైన సంఘటన స్థలంలోని ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు.ఆన్ సైట్ ఎఫ్ఐ ఆర్ డోర్ స్టెప్ ఎఫ్.ఐ.ఆర్ పద్ధతిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల పైన నేరాలు, ర్యాగింగ్, ఎస్సీ ఎస్టీ బాల్యవివాహాలు లాంటి నేరాలలో బాధితులు పోలీస్ స్టేషన్ రావలసిన అవసరం లేకుండానే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళలకు,వృద్ధులకు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ప్రజల భద్రత ధ్యేయంగా పోలీసు వ్యవస్థ పని చేస్తుందని అన్నారు.ప్రజలకు సేవ చేయడానికి పోలీసు వ్యవస్థ అన్నివేళల్లో అందుబాటులో ఉంటామని ధైర్యం ఇచ్చారు.

## ఊర్కొండపేటలో ఉచిత వైద్య శిబిరం

ఊర్కొండ, ఏప్రిల్ 04, (జనం సాక్షి)
మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలోని పల్లె దవాఖానలో 'ప్రజాపాలన 99 రోజులు' ప్రణాళికలో భాగంగా రెండో దశ ఎన్ సి డి (అంటువ్యాధులు కాని వ్యాధులు) ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ శివకృష్ణ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా బీపీ, షుగర్ వంటి వ్యాధులు చిన్న వయసులోనే వస్తున్నాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించడమే ఈ ఎన్ సి డి రెండో దశ సర్వే ముఖ్య ఉద్దేశం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య ప్రొఫైల్‌ను నమోదు చేసుకోవాలి" అని సూచించారు. సర్పంచ్ అబ్దుల్



రషీద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలు అందడం సంతోషకరమని, ఈ అవకాశాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

